జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శనివారం | 22 | ఆగస్టు | 2026 ◆ పేజీలు : 5

# ఏపీవో నిర్లక్ష్యం..
# ఫీల్డ్ అసిస్టెంట్లకు శాపం

5 లో..



# గోదావరి జలాలను త్రాగునీటి అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ వినియోగించాలి



- **జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**
- **కృష్ణా బేసిన్‌లో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో నీటి ప్రవాహాలను నిరంతరం పర్యవేక్షించాలి**
- **జిల్లాలో ఎక్కడా త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి**
- **కాలువలు, రెగ్యులేటర్లు, చెరువులకు చేరుతున్న నీటి ప్రవాహంపై నిరంతర నిఘా**

2 లో...



# సర్-2026లో ప్రతి అర్హత గల ఓటరు పేరు తుది జాబితాలో కొనసాగించడమే లక్ష్యం

- **జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**
- **అనామలీస్, నో మ్యాపింగ్ కేసులకు వెంటనే నోటీసులు జారీ చేయాలి**
- **ఓటర్లకు 11 రకాల ధృవపత్రాలపై అవగాహన కల్పించి అవసరమైన ఆధారాలు సేకరించాలి**
- **సర్ పై క్షేత్రస్థాయిలో పూర్తి అవగాహనతో అధికారులు, సిబ్బంది పనిచేయాలి**

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** సర్–2026 ప్రక్రియలో ప్రతి అర్హత గల ఓటరు పేరును తుది జాబితాలో కొనసాగించడమే లక్ష్యంగా అధికారులు, క్షేత్ర స్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.సర్–2026పై ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు,బీఎల్ఓ సూపర్‌వైజర్లతో జిల్లా కలెక్టర్ శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ గత మూడు నెలలుగా అధికారులు,క్షేత్రస్థాయి సిబ్బంది సమష్టిగా కృషి చేయడం వల్ల ఖమ్మం జిల్లాలో అనామలీస్,

మిగతా 2 లో...

# చోరీ కేసుల్లో నిందితుడి అరెస్ట్

- **రూ.2.10 లక్షల విలువైన బంగారు ఆభరణాలు స్వాధీనం: వైరా సిఐ**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** తల్లాడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రెండు ఇంటి చోరీ కేసులను తల్లాడ పోలీసులు ఛేదించారని, ఈ కేసుల్లో నిందితుడిని అరెస్ట్ చేసి, చోరీకి గురైన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు వైరా సిఐ వెంకటప్రసాద్ తెలిపారు.రెండు ఇంటి చోరీ కేసుల్లో నిందితుడిగా ఉన్న జంగాల స్వరూప్ కుమార్ శాంతి స్వరూప్ వినయ్ కుమార్,వయస్సు 41 సం,,ను శుక్రవారం ఉదయం తల్లాడ బస్ స్టాండ్ వద్ద పోలీసులు అరెస్ట్ చేశారని తెలిపారు.ఏప్రిల్ 11న గంగదేవిపాడు గ్రామానికి చెందిన సిలివేరు నరసింహారావు వ్యక్తిగత పనిమీద బయటకు వెళ్లగా, ఆయన భార్య కూలి పనికి వెళ్లారు. మధ్యాహ్నం ఇంటికి తిరిగి వచ్చిన నరసింహారావు ఇంటి వాళం పగులగొట్టి ఉండటాన్ని గమనించారు. ఇంట్లోని ఇనుప బీరువాను కూడా పగులగొట్టి, అందులో భద్రపరిచిన బంగారు ఆభరణాలు చోరికి గురైనట్లు గుర్తించి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు.దర్యాప్తులో భాగంగా నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకుని విదారించగా, గంగదేవిపాడు గ్రామంలో తాళం వేసి ఉన్న ఇంటిని గుర్తించి, తాళం పగులగొట్టి ఇంట్లోకి ప్రవేశించి ఇనుప బీరువాను పగులగొట్టి బంగారు ఆభరణాలను చోరీ చేసినట్లు వెల్లడించాడు.అదేవిధంగా తల్లాడ ఎస్సై ఎన్.వెంకటకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన నిందితుడి విచారణలో తల్లాడ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులో నిందితుడు తల్లాడలో తాళం వేసి ఉన్న ఇంటిని గుర్తించి, ఇంటి తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించి రెండు బంగారు ఉంగరాలను చోరీ చేసినట్లు వెల్లడించాడని తెలిపారు.

అనంతరం ఆ బంగారు ఉంగరాలను గన్నవరం ప్రాంతంలోని S.R. బంగారం దుకాణంలో విక్రయించినట్లు విచారణలో తెలిపారన్నారు.




**తల్లాడ పోలీసుల విజ్ఞప్తి**

ప్రజలు ఇళ్లను ఖాళీగా ఉంచి బయటకు వెళ్లే సమయంలో విలువైన వస్తువులను ఇంట్లో బహిరంగంగా ఉంచకుండా తగిన భాగ్రత్తలు తీసుకోవాలి.

ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లే సమయంలో పొరుగువారికి సమాచారం ఇవ్వడం,అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించడం ద్వారా చోరీలను నివారించవచ్చని తెలిపారు.



3 లో..

## ఘనంగా శ్రావణ శుక్రవారం వేడుకలు

## జీవో 97ను వెంటనే రద్దు చేయాలి

### మాజీ జడ్పీటీసీ కవిత



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** పాలిటెక్నిక్ విద్యార్థులకు నష్టం కలిగించేలా ప్రభు త్వం జారీ చేసిన జీవో 97ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మాజీ జడ్పీటీసీ శీలం కవిత ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ... పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని ఆమె సూచించారు.పాలిటెక్నిక్ విద్య అనేది సాధారణ విద్య కాదని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఉన్నత విద్యలో ముందుకు వెళ్లేందుకు ఇది కీలక మార్గమని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే మూడేళ్ల డిప్లొమా పూర్తి చేసిన విద్యార్థులు తమ సాంకేతిక నైపుణ్యాలతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పొందుతున్నారని తెలిపారు.విద్యార్థుల భవిష్యత్ ను ప్రభావితం చేసే నిర్ణయాలను హడావుడిగా తీసుకోకుండా, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాలిటెక్నిక్ అధ్యాపకులు, సాంకేతిక విద్య నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. విద్యార్థుల అభ్యున్నతే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం వ్యవహరించాలని సూచించారు.ఎస్ బీటీఈటీ పరిధిలో పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థకు సంవత్సరాలుగా ప్రత్యేక గుర్తింపు ఉందని, పరీక్షలు, సిలబస్, అఫిలియేషన్, డిప్లొమా సర్టిఫికెట్లు తదితర కీలక అంశాలు ఈ వ్యవస్థ ద్వారానే కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. 2026లోనూ ఎస్ బీటీఈటీ పాలిసెట్ ప్రక్రియలో కీలకంగా వ్యవహరించిందని గుర్తుచేశారు.విద్యార్థుల భవిష్యత్ ను ప్రభావితం చేసే నిర్ణయాలను హడావుడిగా తీసుకోకుండా ప్రభుత్వం పునఃపరిశీలించాలని శీలం కవిత కోరారు. ప్రభుత్వం వెంటనే విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు, పాలిటెక్నిక్ అధ్యాపకులు, సాంకేతిక విద్యా నిపుణులతో చర్చించాలని సూచించారు.జీవో 97 వల్ల విద్యార్థులకు కలిగే ఇబ్బందులు, ఉన్నత విద్యకు సంబంధించిన అవకాశాలపై సమగ్రంగా అధ్యయనం చేసి, విద్యార్థుల ప్రయోజనాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.మా పోరాటం ప్రభుత్వానికి వ్యతిరేకం కాదు. మా పోరాటం విద్యార్థుల భవిష్యత్ కోసం అని ఆమె స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి విద్యార్థుల ఆందోళనలను సానుభూతితో పరిశీలించి, జీవో 97ను పునఃసమీక్షించాలని కోరారు.అన్ని వర్గాల తో విస్తృతంగా చర్చించిన అనంతరం విద్యార్థుల ప్రయోజనాలకు అనుగుణంగా తుది నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## చావ రవి తల్లి సరస్వతి పార్థివ దేహానికి టీఎస్ యుటిఎఫ్ నాయకుల నివాళి



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి మాతృమూర్తి సరస్వతి అమ్మగారి పార్థివ దేహానికి టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి అనుమోలు కోటేశ్వరరావు నివాళులర్పిం చారు. హైదరాబాద్‌లో ఈరోజు జరిగిన అంత్యక్రియల కార్యక్రమంలో పాల్గొని ఆమె భౌతికకాయంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరస్వతి అమ్మగారి మృతి చావ రవి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు, ఉపాధ్యాయ ఉద్యమ సహచరులకు తీరని లోటని అన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ ఎర్రుపాలెం మండల అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి నంద్రు వెంకటేశ్వరరావు, మధిర డివిజన్ నాయకులు రిటైర్ ఉపాధ్యాయ సంఘం నాయకులు మీరా ఖాన్ టీ ఆంజనేయులు, ఆర్ లక్ష్మణరావు, ఎస్.కె ఇబ్రహీం తదితరులు పాల్గొని సరస్వతి అమ్మగారి పార్థివ దేహానికి నివాళులర్పించారు.చావ రవి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# సర్-2026లో ప్రతి అర్హత గల ఓటరు పేరు తుది జాబితాలో కొనసాగించడమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి...)



నో మ్యాపింగ్ కేసులు చాలా తక్కువగా ఉన్నాయని అన్నారు.ఇతర జిల్లాల్లో ఒక్కో నియోజకవర్గంలో సగటున 50 వేల వరకు అనామలీస్, నో మ్యాపింగ్ ఓట్లు నమోదైనప్పటికీ, ఖమ్మం జిల్లా ప్రస్తుతం కొంత సౌకర్యవంతమైన స్థితిలో ఉందని తెలిపారు.ప్రస్తుతం రెండు ప్రధాన అంశాలపై అధికారులు దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. మొదటిది అనామలీస్, నో మ్యాపింగ్ కేసులకు నోటీసులు జారీ చేయడం, రెండవది వచ్చే రెండు నెలల్లో క్లెయిమ్స్,అభ్యంతరాలను స్వీకరించి,పరిష్కరించడం అని తెలిపారు.సర్ ప్రక్రియపై ప్రతి అధికారి,సిబ్బందికి క్షేత్ర స్థాయిలో పూర్తి అవగాహన ఉండాలని అన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌కు సంబంధించి గుర్తించిన వివిధ రకాల అనామలీస్‌పై ప్రత్యేక అబ్స్ట్రాక్ట్ సిద్ధం చేయాలని ఆదేశించారు. పేర్లలో వ్యత్యాసాలు, తండ్రి–కొడుకుల వయస్సు మధ్య 15 సంవత్సరాల కంటే తక్కువ వ్యత్యాసం, తాత–మనవడి వయస్సు మధ్య 40 సంవత్సరాల కంటే తక్కువ వ్యత్యాసం, ఒకే ఓటరుకు ఆరు కంటే ఎక్కువ ఓట్లు మ్యాప్ కావడం, తదితర కారణాలతో అనామలీస్ ఏర్పడ్డాయని తెలిపారు.పేరు మార్పు, పేర్లలో వ్యత్యాసాలకు సంబంధించిన అనామలీస్ పరిష్కారంపై ఓటర్ల నుంచి పేరు మార్పుకు గల కారణాన్ని వివరిస్తూ డిక్లరేషన్ తీసుకోవాలని సూచించారు.సంబంధిత ఆధారాలను పరిశీలించి కేసులను పరిష్కరించాలని తెలిపారు.ప్రతి నోటీసులో విచారణ తేదీ,విచారణ జరిగే ప్రదేశం,సమయం స్పష్టంగా పేర్కొనాలని కలెక్టర్ ఆదేశించారు. నోటీసు అందజేసిన ప్రతి విషయాన్ని బీఎల్ఓ యాప్‌లో ఫొటోతో సహా నమోదు చేయాలని తెలిపారు.నోటీసు జారీ చేసిన తేదీకి, విచారణ తేదీకి మధ్య కనీసం ఏడు రోజుల వ్యవధి ఉండాలని అన్నారు. విచారణకు సంబంధించిన వివరాలతో పాటు ఓటర్లు సమర్పించిన ఆధారాలను కూడా యాప్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. పేరు వ్యత్యాసాల కేసులకు ముందుగానే విచారణ తేదీలను నిర్ణయించి, నోటీసులు జారీ చేసే సమయంలోనే వాటిని పరిగణనలోకి తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆగస్టు 27 నుంచి విచారణలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు.మిగిలిన అనామలీస్, నో మ్యాపింగ్ కేసులకు నోటీసులు జారీ చేసే సమయంలో ఓటర్ల వద్ద 11 రకాల ధృవపత్రాల్లో ఏవైనా ఉన్నాయా అనే విషయాన్ని పరిశీలించి వివరాలు సేకరించాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, సంబంధిత ధృవ పత్రాలు లేని అర్హులైన ఓటర్లకు కుల ధృవపత్రం జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.కుల ధృవపత్రం కోసం ప్రత్యేక దరఖాస్తు నమూనా రూపొందించామని,ధృవపత్రాలు లేని ఓటర్లతో ఆ దరఖాస్తును పూర్తి చేయించి, కుల ధృవపత్రం జారీకి అవసరమైన అన్ని పత్రాలను సేకరించాలని సూచించారు. ఓటర్లకు 11 రకాల ధృవ పత్రాలపై పూర్తి అవగాహన కల్పించాలని, అవసరమైన ఆధారాలను సమర్పించేలా వారిని చైతన్యపరచాలని కలెక్టర్ తెలిపారు.ప్రతి అర్హత గల ఓటరు ఓటును పునరుద్ధరించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. పేరు మార్పు సంబంధిత అనామలీస్‌కు శనివారం నుంచే నోటీసుల తయారీ ప్రారంభించాలని, సోమవారం నుంచి ఇతర ఓటర్లకు కూడా నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు.సర్ ప్రక్రియలో సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, బీఎల్‌ఏలను భాగస్వాములను చేసి నోటీసులు, విచారణ ప్రక్రియపై వారికి అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి అర్హమైన ఓటరు పేరును తుది జాబితాలో ఉండేలా సహకారం తీసుకోవాలని అన్నారు. విచారణ తేదీని ఒకసారి మాత్రమే వాయిదా వేసే అవకాశం ఉంటుందని, ఓటరు విచారణకు హాజరై అవసరమైన ఆధారాలు సమర్పించకపోతే తుది ఓటర్ల జాబితా నుంచి ఆ ఓటు తొలగిపోయే అవకాశం ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు.విచారణల నిర్వహణకు అవసరమైన అధికారులను నియమించాలని సూచించారు.ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు పంపి ఎన్నికల సంఘం అనుమతులు పొందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.సెక్టార్ అధికారులను గుర్తించి విచారణ ప్రక్రియలో వారి సేవలను సమర్థవంతంగా వినియోగించు కోవాలని తెలిపారు.ఎస్ఐఆర్ ప్రక్రియను నిబంధనల ప్రకారం,పారదర్శకంగా నిర్వహిస్తూ అర్హులైన ప్రతి ఓటరు పేరు తుదిజాబితాలో ఉండేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్,ఎస్‌డీసీ సదానందం,ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డీటీ అన్సారీ,ఏఈఆర్ఓలు, మునిసిపల్ కమిషనర్లు, బిఎల్ఓ సూపర్వైజర్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇతరుల వాహనాలను అనధికారికంగా కుదువ పెడితే కఠిన చర్యలు

### హెచ్చరించిన ఖమ్మం రెండవ పట్టణ పోలీసులు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక కేసు వివరాలు ఖమ్మం అర్బన్, బల్లేపల్లికి చెందిన బైతా పార్థు అనే యువకుడి యాజమాన్యంలోని స్విఫ్ట్ కారు, నెం: TS18 F 8241 ను, గుగులోత్ శ్రీనివాస్ పాండురంగాపురం రెండు రోజుల నిమిత్తం అద్దెకు కావాలని నమ్మించి తీసుకెళ్లాడు.అనంతరం దురుద్దేశంతో సదరు కారును యజమాని అనుమతి లేకుండా మూడ్ అశోక్ బార్లగూడెం వద్ద రూ. 90,000 లకు కుదువ పెట్టాడు. మూడ్ అశోక్ కూడా సదరు కారు పార్థుదని తెలిసి కూడా అక్రమంగా కుదువ పెట్టుకున్నాడు.ఫిర్యాదుదారుడు తన కారును తిరిగి ఇవ్వమని అడగ్గా నిందితులు ఏమార్చుతూ వచ్చారు. ఈ క్రమంలో 10.08.2026 రాత్రి మూడ్ అశోక్ ఆ స్విఫ్ట్ కారు TS18 ఫ్ 8241 తో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డాడు. వాహనాన్ని తిరిగి ఇవ్వమని కోరినందుకు ఫిర్యాదుదారుడిని బెదిరింపులకు గురిచేశారు.బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఖమ్మం రెండవ పట్టణ పోలీసులు త్వరితగతిన విచారణ చేపట్టి, నిందితులపై కేసు నమోదు చేసి స్విఫ్ట్ కారు TS18 F 8241 ను రికవరీ చేశారు.పోలీసుల హెచ్చరిక,ప్రజలకు విజ్ఞప్తి సమాజంలో ఇటీవల కాలంలో ఇతరుల వాహనాలను యజమానులకు తెలియకుండా అద్దెకు తీసుకుని, మూడో వ్యక్తి వద్ద కుదువ పెట్టే ధోరణి పెరుగుతోంది. ఇది తీవ్రమైన నేరం. ఈ సందర్భంగా ప్రజలకు రెండవ పట్టణ పోలీసులు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేస్తున్నారు.అనధికారిక లావాదేవీలు నేరం వాహన యజమాని అనుమతి, సమ్మతి లేకుండా ఇతరుల వద్ద నుండి వాహనాలను కుదువ పెట్టుకోవడం లేదా అప్పుగా తీసుకోవడం చట్టరీత్యా తీవ్రమైన నేరం.వాహన యజమానుల బాధ్యత మీరు అనధికారికంగా ఎవరికైనా వాహనం ఇచ్చినప్పుడు, ఆ వాహనం ఏదైనా విద్రోహ చర్యల్లో లేదా నేరాల్లో (క్రిమినల్ కేసుస్ ) భాగమైతే, చట్టప్రకారం వాహన యజమాని కూడా జవాబుదారీ కావలసి వస్తుంది.కఠిన చర్యలు తప్పవు అనుమతి లేకుండా వాహనాలు కుదువ పెట్టుకున్న వ్యక్తులపై ,ఇచ్చిన వారిపై,వారికి సహకరించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## ఎస్ జె కె ఎం కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు






**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల కేంద్రంలో గల సర్దార్ జమలాపురం కేశవరావు మెమోరియల్ జూనియర్ కళాశాలలో నూతనంగా చేరిన విద్యార్థులను ఆహ్వానిస్తూ ఫ్రెషర్స్ డే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సీనియర్ విద్యార్థులు నూతన విద్యార్థులకు ఆత్మీయ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన నృత్యాలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఇలాంటి కార్యక్రమాలు జూనియర్లు, సీనియర్ల మధ్య స్నేహపూర్వక వాతావరణాన్ని పెంపొందిస్తాయని కళాశాల అధ్యాపకులు తెలిపారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఖమ్మం శ్రీరక్ష హాస్పిటల్ సీనియర్ వైద్యులు గోంగూర వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నూతన విద్యార్థులు విద్యతో పాటు ఇతర రంగాల్లోనూ ప్రతిభను చాటుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అధ్యాపకులు,కళాశాల డైరెక్టర్ మిరియాల శ్యాం ప్రసాద్ ప్రిన్సిపాల్ నాగిరెడ్డి సౌజన్య అధ్యాపకులు ఆకుల రవి గద్దల శ్రీనివాసరావు గద్దల సత్యనారాయణ ఐలూరు శ్రీనివాసరెడ్డి భూక్య గోపీనాయక్ శిరీష కోటేశ్వరరావు సీనియర్ విద్యార్థులు, నూతన విద్యార్థులు పాల్గొన్నారు.

# బహుళజాతి సంస్థలో సాఫ్ట్‌వేర్ డెవలపర్ ఉద్యోగాలు సాధించిన 10 మంది యస్.బి.ఐ.టి. విద్యార్థులు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక స్వర్ణ భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (అటానమస్) విద్యార్థులు ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ సంస్థ ష్నూర్ ఇంటర్నేషనల్ యల్.యల్.సి. సంస్థలో సాఫ్ట్‌వేర్ డెవలపర్ అసోసియేట్ ఉద్యోగాలను సాధించి కళాశాలకు గర్వకారణంగా నిలిచారని కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. అమెరికా కేంద్రంగా నిర్వహించబడుతు మలేషియా,ఒమన్, ఖతార్, భారత్ వంటి వివిధ దేశాలలో విస్తృతంగా వ్యాపిస్తున్న బహుళజాతి సంస్థలో తమ కళాశాల విద్యార్థులు ఉద్యోగాలు సాధించడంతో తమ కళాశాల ఖ్యాతి గడించిందని అభిప్రాయపడ్డారు.కళాశాలలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమాలు, సాంకేతిక నైపుణ్యాభివృద్ధి,కమ్యూనికేషన్ స్కిల్స్,



ఆప్టిట్యూడ్, కోడింగ్ శిక్షణలను సద్వినియోగం చేసుకున్న 10 మంది సి.యస్.ఈ., సి.యస్. యమ్.సి. యస్.డి. విద్యార్థులు సంస్థ నిర్వహించిన ఎంపిక ప్రక్రియలో ప్రతిభ కనబరిచి ఉద్యోగాలకు ఎంపికయ్యారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి తెలిపారు. వివిధ దశలలో నిర్వహించిన ఎంపిక ప్రక్రియలలో 173 మంది పాల్గొనగా, ఆన్‌లైన్ అసెస్మెంట్, టెక్నికల్ రౌండ్, హెచ్.ఆర్‌లలో చివరకు 10 మంది ఎంపికైనట్లు తెలిపారు.ఎంపికైన విద్యార్థులలో పసుమర్తి సాయి అవినాష్ 12 లక్షల వార్షిక ఆధాయాన్ని అందుకోనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా జి.రాజ్‌కుమార్ తెలిపారు.వివిధ విభాగాలకు చెందిన వారిలో ఒకరికి 12 లక్షలు, ముగ్గురుకి 10 లక్షలు, ఆరుగురికి 6 లక్షల ప్యాకేజితో వార్షిక ఆధాయాన్ని అందుకోనున్నట్లు కళాశాల వైస్-ఛైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు. ఎంపికైన వారికి వారి ఆదాయాన్ని అనుసరించి 24 వేలు, 15 వేలు, 10 వేలు చొప్పున 3 నెలల ఇంటర్న్‌షిప్ స్టైఫండ్ అందుకోనున్నట్లు ప్రకటించారు.ఎంపికైన విద్యార్థులు సాఫ్ట్‌వేర్ డెవలపర్ అసోసియేట్ హోదా లో తమ వృత్తి జీవితాన్ని ప్రారంభించనున్నారు. విద్యార్థులకు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా సాంకేతిక నైపుణ్యాలు, సమస్య పరిష్కార సామర్థ్యం మరియు ఉద్యోగ సిద్ధత కల్పించడంలో కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ డిపార్ట్ మెంట్ చేస్తున్న కృషికి ఇది ఒక మంచి నిదర్శనమని కళాశాల యాజమాన్యం పేర్కొంది.ఈ కార్యక్రమంలో ష్నూర్ ఇంటర్నేషనల్ యల్.యల్.సి ప్రతినిధులు చీఫ్ టెక్నికల్ ఆఫీసర్ వివేక్, సీనియర్ హెచ్.ఆర్. పూజలతో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, టి.పి.ఒ. డా యన్.సవిత, డా జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రావణ శుక్రవారం వేడుకలు





**సత్తుపల్లి, ఆగస్టు 21 (ప్రజాజ్యోతి)** శ్రావణమాసం సందర్భంగా శ్రావణ శుక్రవారం పూజలు, వరలక్ష్మి వ్రతా లు మహిళలు ఘనంగా జరుపుకున్నా రు. తెల్లవారుజాము నుంచే ఇంటి ని రంగవల్లులు, పూలు మామిడి తోరణాలతో అలంకరించి అమ్మవారి విగ్రహాన్ని సాంప్రదాయ పద్ధతిలో వస్త్రధారణ చేసి అలంకరించి వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహించారు. కుటుంబ ము, పిల్లలు అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని, పసుపుతో గౌరీదేవిని తయారుచేసి కలశాన్ని ఉంచి, అమ్మవారి ప్రతిమకు భక్తిశ్రద్ధలతో సాంప్రదాయం పద్ధతిలో, మహిళలు పూజా కార్యక్రమాలతో వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించారు. తెలుగు రాష్ట్రాల ప్రజలందరూ ఆయురారోగ్యాలు,సకల సిరి సంపదలు, సౌభాగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారి ని వేడుకున్నారు. సమృద్ధిగా వర్షాలు కురవాలని పాడి పంటలతో, ధన ధాన్యాల తో దేశం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరారు. తోటి ముత్తైదువులకు చీర సారె, పూలు ,పండ్లు తాంబూలం వాయనం అందించి ఆశీర్వాదం తీసుకున్నారు.

## కేసులో ఇద్దరు నిందితుల అరెస్ట్

**దొంగిలించిన ఇనుప చువ్వలు, ఆటో స్వాధీనం**

**ఎన్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఇనుప చువ్వల దొంగతనం కేసులో ఇద్దరు నిందితుల అరెస్ట్**



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** స్థానిక ఎన్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని నాచారం గ్రామ శివారులో నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి వద్ద ఇనుప చువ్వలు దొంగతనం జరిగినట్లు 19.08.2026 మధ్యాహ్నం అందిన ఫిర్యాదు మేరకు ఎన్కూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగింది.దర్యాప్తులో భాగంగా 21.08.2026 న దొంగిలించిన ఇనుప చువ్వలను ఆటోలో తరలిస్తున్న ఇద్దరు నిందితులను పోలీసులు పట్టుకున్నారు.నిందితులను చింతల సాయి గణేష్ 22, బేతాలపాడు గ్రామం,కిల్లి వెంకటేష్ 25,స్వగ్రామం ఇబ్రాహింబాదు,శ్రీకాకుళం జిల్లాగా గుర్తించడం జరిగింది.నిందితుల వద్ద నుంచి దొంగిలించిన సుమారు 50 కిలోల ఇనుప చువ్వల ముక్కలు, వాటిని తరలించేందుకు ఉపయోగించిన ఆటోను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.విచారణలో నిందితులు నాచారం బ్రిడ్జి వద్ద ఇనుప చువ్వలను దొంగిలించినట్లు వెల్లడించారు.కేసుకు సంబంధించి తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది.

## ఉత్తమ ఎంపీడీఓ యర్రయ్య కు ఘనసన్మానం



**నేలకొండపల్లి, ఆగస్టు 21 ప్రజా జ్యోతి :** జిల్లా ఉత్తమ ఎంపీడీఓ గా అవార్డు ను అందుకున్న నేలకొండపల్లి ఎంపీడీవో యం.యర్రయ్య ను శుక్రవారం ఘనంగా సన్మానించారు. పాలేరు డివిజన్ కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు, బెల్లం వాసు లు మండల పరిషత్ కార్యాలయం లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రావెళ్ల కృష్ణారావు మాట్లాడారు... అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ....మండల ప్రజలకు సేవలందిస్తూ... అభివృద్ధిలో ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనల మేరకు మండలం ను ఉత్తమ మండలంగా తీర్చిదిద్దుతున్నారని అన్నారు. ఇలాంటి అవార్డులు . మరెన్నో పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## నేడు వైరాలో ఎంప్లాయ్‌మెంట్ కార్డు రిజిస్ట్రేషన్ మేళా, కెరీర్ గైడెన్స్ కార్యక్రమం

**జిల్లా ఉపాధి కల్పన అధికారిణి మాధవి**

**విద్యార్థులు, నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక వైరా, పరిసర ప్రాంతాలకు చెందిన విద్యార్థులు, నిరుద్యోగ యువతకు సౌకర్యంగా ఉండేందుకు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం, ఖమ్మం ఆధ్వర్యంలో నేడు ఉదయం 11.00 గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల, వైరాలో ఎంప్లాయ్‌మెంట్ కార్డు రిజిస్ట్రేషన్ మేళా, కెరీర్ గైడెన్స్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారిణి యన్. మాధవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రస్తుతం ఎంప్లాయ్‌మెంట్ కార్డు కోసం రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఆన్‌లైన్ విధానంలోనే కొనసాగుతున్నప్పటికీ,వైరా,పరిసర ప్రాంతాలకు చెందిన విద్యార్థులు, నిరుద్యోగ యువతకు సౌకర్యంగా ఉండేందుకు ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి హాజరయ్యే అభ్యర్థులు తమ విద్యార్హత సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రంతో వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నేరుగా హాజరై మాన్యువల్‌గా దరఖాస్తు ఫారం నింపవచ్చని తెలిపారు. అనంతరం అభ్యర్థుల వివరాలను ఉపాధి కల్పన కార్యాలయం ద్వారా నమోదు చేసి, ఎంప్లాయ్‌మెంట్ కార్డు పొందే విధంగా అవసరమైన సహాయం అందించనున్నట్లు పేర్కొన్నారు.అదేవిధంగా ఇంటర్మీడియట్ అనంతరం ఉన్నత విద్యలో ఎలాంటి కోర్సులను ఎంచుకోవాలి, వివిధ కెరీర్ అవకాశాలు, భవిష్యత్ ప్రణాళికలు, ఉద్యోగ మేళాలు,శిక్షణా కార్యక్రమాలు తదితర అంశాలపై విద్యార్థులకు ప్రత్యేకంగా కెరీర్ గైడెన్స్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారిణి తెలిపారు.కావున వైరా, పరిసర ప్రాంతాలకు చెందిన విద్యార్థులు,నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని ఎంప్లాయ్‌మెంట్ కార్డు రిజిస్ట్రేషన్‌తో పాటు కెరీర్ గైడెన్స్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారిణి మాధవి కోరారు.

## నేడు మండల స్థాయి సమీక్ష సమావేశం

**నేలకొండపల్లి, ఆగస్టు 21 ప్రజా జ్యోతి:** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం మండల స్థాయి సమీక్ష సమావేశం ను నిర్వహిస్తున్నట్లు నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండల పరిషత్ కార్యాలంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు...మండల స్పెషల్ ఆఫీసర్ కె.రవిబాబు ఆదేశాల మేరకు శనివారం మండల స్థాయి సమీక్ష సమావేశం ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నీటి సంరక్షణ పనులు గురించి చర్చించనున్నట్లు తెలిపారు. పంచాయతీ మౌలిక వసతుల అభివృద్ధి పనుల అమోదం పురోగతి కార్యక్రమాల పై సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. వీధి కుక్కల నియంత్రణ, కోతుల సమస్య, వీధి లైట్లు ఏర్పాట్లు. పంచాయతీ ల ఆదాయం ఇతరత్రా మరియు 16 వ ఆర్థిక సంఘం గ్రాంట్లు వినియోగం పై సమీక్ష "నిర్వహించనున్నట్లు తెలిపారు. కావునా ఉదయం 10.30 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందన్నారు. ఈ సమావేశం కు పంచాయతీ సర్పం చ్లు, ఆయా శాఖల అధికారులు సకాలంలో పాల్గొనాలని సూచించారు. ఈ విలేకర్ల సమావేశంలో మండల పంచాయతీ అధికారి యం.శ్రీనివాసరావు ఉన్నారు.



## కందాళ పర్యటన





**నేలకొండపల్లి, ఆగస్టు 21 ప్రజా జ్యోతి:** పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్రెడ్డి శుక్రవారం పర్యటించారు. మండలం లోని ముజ్జు గూడెం, నేలకొండపల్లి, సింగారెడ్డిపాలెం గ్రామాలలో పర్యటించారు. పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న నేలకొండపల్లి మండల సోషల్ మీడియా అధ్యక్షుడు మాదాసు ఆదాం, పగిడికత్తుల సిద్ధు ను కందాళ పరామర్శించారు. ఆరోగ్య యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పలువురు ను పరామర్శించారు. 'ఇటీవల మరణించిన మోర పద్మ చిత్ర పట్టానికి పులువేసి,నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట ఆయా పంచాయతీ సర్పంచ్ లు, పార్టీ .నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నీటి బొట్టును పొదుపుగా వాడుకోవాలి

**ఏ ఈ, ఎస్. నరేంద్ర రావు**



**కారేపల్లి, ఆగస్టు 21, ప్రజా జ్యోతి:** ప్రస్తుతం మండలంలో ఎలినో ప్రభావంతో వర్షపాతం చాలా తక్కువ ఉండటం వలన ప్రజలు అందుబాటులో ఉన్నటువంటి ప్రతి నీటి బొట్టును జాగ్రత్తగా వినియోగించుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, ఎస్. నరేంద్రరావు అన్నారు. సింగరేణి మండల పరిధిలోని గేట్ కారేపల్లి గ్రామంలో శుక్రవారం నీటి వినియోగంపై సర్పంచ్ పూసం ఎల్లయ్య అధ్యక్ష తన గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో ఏఈ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరికి ఇంటికి నీటి సౌకర్యం కొరకు పంపు కలెక్షన్లు ఉన్నాయా లేవాని తెలుసుకున్నారు. గ్రామంలో అందరి ఇండ్లకు పంపు కలెక్షన్ ఉన్నాయని గ్రామస్తులు తెలిపారు. వర్షా భావ ప్రభావం వలన చెరువులు, కుంటలు నిండలేదు. అందుకు మిషన్ భగీరథ ద్వారా వచ్చు నీరుని అలాగే గ్రామంలో ఉన్నటువంటి బోర్ల ద్వారా వచ్చే నీటిని గ్రామస్తులు జాగ్రత్తగా అవసరం ఉన్నంతవరకు వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. గ్రామంలో సంపూర్ణ నీటి పంపు కలెక్షన్లు ఉన్న ఊరుగా గుర్తించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కె. అనూష, అంగన్వాడి సిబ్బంది, వైద్య సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 10లోగా వరి సాగు వివరాలు నమోదు చేసుకోవాలి

**మండల వ్యవసాయ శాఖ అధికారి ఉమా నాగేష్**



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ప్రభుత్వం సూచించిన ఏడు రకాల వరి సాగు విస్తీర్ణాల వివరాలను సెప్టెంబర్ 10, 2026లోపు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ఖమ్మం రూరల్ మండల వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు సూచించారు.డీలర్ వద్ద విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్‌బుక్, విత్తనాల కొనుగోలు బిల్లుతో సంబంధిత డీలర్‌ను సంప్రదించి పోర్టల్‌లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. సొంత విత్తనం లేదా ఇతర రైతుల నుంచి పొందిన విత్తనాలను వినియోగిస్తున్న రైతులు రైతు ధృవీకరణ పత్రంతో పాటు సంబంధిత వివరాలను తమ పరిధిలోని ఏఈఓకు సమర్పించాలని సూచించారు.పోర్టల్‌లో నమోదు చేసిన పంట వివరాలను సివిల్ సప్లైస్ శాఖకు అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు. నమోదు చేసుకున్న రైతులే వరి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించేందుకు, క్వింటాల్‌కు రూ.500 బోనస్ పొందేందుకు అర్హులవుతారని పేర్కొన్నారు.అందువల్ల ఖమ్మం రూరల్ మండలంలోని వరి సాగు చేస్తున్న రైతులందరూ నిర్ణీత గడువులోగా తమ పంట వివరాలను నమోదు చేసుకుని ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందాలని వ్యవసాయ శాఖ అధికారులు కోరారు.

# గోదావరి జలాలను త్రాగునీటి అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ వినియోగించాలి





**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**కృష్ణా బేసిన్‌లో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో నీటి ప్రవాహాలను నిరంతరం పర్యవేక్షించాలి**

**జిల్లాలో ఎక్కడా త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి**

**కాలువలు, రెగ్యులేటర్లు, చెరువులకు చేరుతున్న నీటి ప్రవాహంపై నిరంతర నిఘా**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** గోదావరి జలాలను త్రాగునీటి అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ వినియోగించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.జిల్లాలోని వివిధ కాలువలు, రెగ్యులేటర్లు, చెరువులకు చేరుతున్న నీటి ప్రవాహాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శుక్రవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప ల్లిపాడు– ఏ న్కూర్ మార్గంలో నిమ్మవాగు ద్వారా వైరా చెరువుకు ప్రవహిస్తున్న నీటిని, ఏన్కూర్ వద్ద సీతారామ కాలువ 18ఎల్ లింక్ (రాజీవ్ సాగర్) ద్వారా నాగార్జున సాగర్ కాలువకు చేరుతున్న నీటి ప్రవాహాన్ని పరిశీలించారు.ఏన్కూరు ఎన్ఎస్‌పీ 52వ కిలోమీటర్ వద్ద ఉన్న రెగ్యులేటర్‌ను కలెక్టర్ పరిశీలించి, అక్కడ నీటి మట్టం,ప్రవాహం తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నీటి లభ్యతకు అనుగుణంగా కాలువల ద్వారా వివిధ ప్రాంతాలకు నీటి సరఫరా జరుగుతున్న తీరును పరిశీలించారు.కల్లూరు మండలం పాయపూర్ వద్ద మధిర బ్రాంచ్ కెనాల్ ద్వారా పుణ్యపురం మేజర్ కాలువ ద్వారా చెరువులకు చేరుతున్న నీటి ప్రవాహాన్ని కలెక్టర్ పరిశీలించారు. కల్లూరు– బత్తులపల్లి మార్గంలో ఎన్ఎస్‌పీ 21 వ ప్రధాన కెనాల్ ద్వారా కల్లూరు పెద్ద చెరువు కు చేరుతున్న నీటి ప్రవాహాన్ని పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు.కప్పలబంధం వద్ద ఎన్ఎస్పీపై మధిర బ్రాంచ్ కెనాల్ చీలే 72వ కిలోమీటర్ ప్రాంతాన్ని తనిఖీ చేసి నీటి ప్రవాహ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.మధిర బ్రాంచ్ కెనాల్ నుంచి చీలే అవుట్ ద్వారా మేజర్ కాలువకు చేరుతున్న నీటిని వెన్నవల్లి, నేలపాడు, తెలగవరం గ్రామాల వద్ద పరిశీలించారు.మధిర బ్రాంచ్ కెనాల్ 24వ కిలోమీటర్ వద్ద ఆంధ్రప్రదేశ్– తెలంగాణ రాష్ట్రాల సరిహద్దులో ఉన్న రెగ్యులేటర్‌ను కూడా కలెక్టర్ పరిశీలించారు.రెగ్యులేటర్ ద్వారా జరుగుతున్న నీటి ప్రవాహం, దిగువ ప్రాంతాలకు అందుతున్న నీటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.వేంసూరు మండలంలోని లంకాసాగర్ చెరువుతో పాటు వివిధ చెరువులకు చేరుతున్న నీటి ప్రవాహాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఆయా చెరువులకు నీరు చేరుతున్న విధానం, నీటి లభ్యత తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రస్తుతం సూపర్ ఎల్‌నినో పరిస్థితుల ప్రభావంతో కృష్ణా బేసిన్ పరిధిలో వర్షపాతం తక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో గోదావరి నుంచి తరలిస్తున్న నీటిని త్రాగునీటి అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ వినియోగించాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో ఎక్కడా త్రాగునీటి సమస్య తలెత్తకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించాలని, త్రాగునీటి అవసరాలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రాధాన్యత క్రమంలో నీటిని వినియోగించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.వివిధ కాలువలు,రెగ్యులేటర్లు,చెరువులకు చేరుతున్న నీటి ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.కృష్ణా బేసిన్ పరిధిలో వర్షాభావ పరిస్థితులు కొనసాగుతున్న నేపథ్యంలో త్రాగునీటి అవసరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, అవసరమైన చోట ముందస్తు ప్రణాళికతో నీటి సరఫరా చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

నీటి ప్రవాహాల్లో ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా కాలువలు, రెగ్యులేటర్లు, అవుట్‌లెట్లను నిరంతరం తనిఖీ చేయాలని, నీటి లభ్యతను బట్టి చెరువులను నింపేందుకు సమన్వయంతో చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో ఇరిగేషన్ సీఈ వాసంతి, ఖమ్మం ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు,కల్లూరు ఎస్ఈ శ్రీకాంత్, వైరా ఈఈ బాబు రావు, సత్తుపల్లి ఈఈ అర్జున్, డిఈ లు, ఏఇ లు తదితర ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

# రిపోర్టర్ సత్యానందం కుటుంబానికి ఆర్థిక చేయూత

**పిల్లల భవిష్యత్తు కోసం రూ.4.50 లక్షల ఫిక్స్‌డ్ డిపాజిట్**

**కుటుంబసభ్యులకు బాండ్లను అందజేసిన మాదినేని, వల్లం కొండ, సర్పంచ్,ఉప సర్పంచ్**



**బోనకల్, ఆగస్టు 21(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన రిపోర్టర్ మంద సత్యానందం ఇటీవల రోడ్ ప్రమాదంలో మరణించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో వారి కుటుంబానికి యూటీఎఫ్ జిల్లా నాయకుడు వల్లంకొండ రాంబాబు ఆధ్వర్యంలో "సత్యానందం కుటుంబానికి ఆర్థిక చేయూత" అని మిత్రులందరితో గ్రూప్ ఏర్పాటు చేసి వారి కుటుంబానికి, ముగ్గురు పిల్లలకు ఆర్థిక సహాయం చేయాలని పిలుపునిస్తే స్పందించి సుమారు 200 మంది రూ.4,52,000 సేకరించారు. ఈ సందర్భంగా శుక్రవారం లక్ష్మీపురం సొసైటీలో వారి పిల్లల పేరు మీద ఫిక్స్డ్ డిపాజిట్ చేసి ఆ బాండ్లను కుటుంబసభ్యులకు సొసైటీ చైర్మన్ మాదినేని వీరభద్రరావు, సర్పంచ్ మంద కరుణ,ఉప సర్పంచ్ కారంగుల చంద్రయ్య,యూటీఎఫ్ జిల్లా కోశా ధికారి వల్లంకొండ రాంబాబు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..దాతలు అందించిన ఆర్థిక సహాయాన్ని పిల్లల భవిష్యత్తుకు ఉపయోగపడే విధంగా ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశామని, దాతల నుంచి సేకరించిన సుమారు రూ.4.50 లక్షల మొత్తాన్ని పిల్లల చదువుల నిమిత్తం ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయడం జరిగింది అని పేర్కొన్నారు. రిపోర్టర్ సత్యానందం అకాల మరణంతో ఆయన కుటుంబం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో, కుటుంబానికి అండగా నిలిచేందుకు పలువురు దాతలు ముందుకు వచ్చి తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ నేపద్యంలో వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సత్యానందం కుటుంబ పరిస్థితిని అర్థం చేసుకున్న దాతలు మానవతా దృక్పథంతో అందించిన సహాయాన్ని మాత్రమే కాకుండా, ఆయన పిల్లల భవిష్యత్తుకు భరోసాగా ఉండేలా వినియోగించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు..సత్యానందం కుటుం బానికి అండగా నిలిచిన ప్రతి ఒక్క దాతకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కష్టకాలంలో ఒక కుటుంబానికి మిత్రులు అందరూ అండగా నిలవడం మానవత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు. సత్యానందం కుటుంబానికి భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయ సహకారాలు మా తరుపున అందిస్తామని వారు అన్నారు. సత్యానందం పిల్లల చదువులకు భరోసాగా నిలిచేలా రూ. 4.50 లక్షలను ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయడం ద్వారా దాతలు అందించిన ఆర్థిక సహాయానికి ఒక సార్థకమైన ప్రయోజనం కలిగిస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు వల్లంకొండ సురేష్,కొమ్ము శ్రీనివాసరావు,ఇరుగు జానేష్,తమ్మారపు లక్ష్మణరావు,పసుపులేటి వెంకటే శ్వర్లు, ఎర్రబోయిన అప్పారావు, నల్లమోతు నాగేశ్వరరావు,ముత్తరపు రవి,మంద జాన్, కల్యాణపు కిరణ్ పాల్గొన్నారు.

# ఏపీవో నిర్లక్ష్యం.. ఫీల్డ్ అసిస్టెంట్లకు శాపం

- 3 నెలలుగా ఫీల్డ్ అసిస్టెంట్లకు జీతాలు బంద్
- తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఫీల్డ్ అసిస్టెంట్లు
- దేవుడు వరమిచ్చిన పూజారి వరమీవ్వని చందంగా మా పరిస్థితి
- జీతాలు రాక ఆవేదనలో ఫీల్డ్ అసిస్టెంట్లు
- ఇప్పటికైనా ఈజీఎస్ అధికారులు స్పందించాలి
- కోరుతున్న మండల ఫీల్డ్ అసిస్టెంట్లు



**బోనకల్, ఆగస్టు 21 (ప్రజా జ్యోతి):** వీబీజీ రామ్‌జీ ఏపీవో బసవోజు కృష్ణకుమారి నిర్లక్ష్యం ఫలితంగా మూడు నెలలుగా ఫీల్డ్ అసిస్టెంట్లకు జీతాలు బంద్ అయ్యాయి. దీంతో ఫీల్డ్ అసిస్టెంట్లు మూడు నెలలుగా తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 11న డిజిటల్ సిగ్నేచర్‌కి అనుమతి ఇచ్చింది. కానీ నేటి వరకూ ఫీల్డ్ అసిస్టెంట్లకు జీతాలు రాలేదు. మండల వ్యాప్తంగా 22 గ్రామపంచాయతీలలో 18 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు విధులు నిర్వహిస్తున్నారు. మే, జూన్, జూలై నెలలకు సంబంధించి ఫీల్డ్ అసిస్టెంట్లకు జీతాలు రావాల్సి ఉంది. నాలుగో నెల అయిన ఆగస్టు కూడా కేవలం మరో ఎనిమిది రోజులు మాత్రమే ఉంది. దీంతో కలుపుకుంటే మొత్తం నాలుగు నెలలకు సంబంధించి ఫీల్డ్ అసిస్టెంట్లకు జీతాలు రావాల్సి ఉంది. మూడు నెలల నుంచి తమ జీతాల కోసం ఏపీఓ పీఓలను ఫీల్డ్ అసిస్టెంట్లు కలిసి తమ మొర పెట్టుకుంటూనే ఉన్నారు. మూడు నెలలుగా తమకు జీతాలు రాకపోవడంతో మా కుటుంబాలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారికి తమగోడును వెల్లబోసుకుంటూనే ఉన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ పై అధికారులకు మాత్రం ప్రతినెలా జీతాలు వస్తూనే ఉన్నాయి. దీంతో వారికి ఆర్థిక ఇబ్బందులు లేకపోవడంతో హాయిగా గడుపుతున్నారు. తమ కింద సిబ్బంది అయిన ఫీల్డ్ అసిస్టెంట్లకు మూడు నెలలుగా జీతాలు రాకపోయినా ప్రధానంగా ఏపీఓ పీఓల నుంచి సరైన స్పందన రాకపోవడంతో పాటు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఫీల్డ్ అసిస్టెంట్లు ఆరోపిస్తున్నారు. డ్రాప్టింగ్ అధికారి అయిన ఏపీవో బసవోజు కృష్ణకుమారి సరైన సమయంలో ఫీల్డ్ అసిస్టెంట్ల జీతాలకు సంబంధించి బిల్లులు ట్రెజరీకి పంపించకపోవడం వలన జీతాలు రావటం లేదని ఫీల్డ్ అసిస్టెంట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేవుడు వరమిచ్చినా పూజారి వరమివ్వని చందంగా మా పరిస్థితి ఏర్పడిందని ఫీల్డ్ అసిస్టెంట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఈజీఎస్ అధికారులు స్పందించి తమకు వెంటనే జీతాలు వచ్చే విధంగా ట్రెజరీకి బిల్లులు పంపించాలని ఫీల్డ్ అసిస్టెంట్‌లో ముక్తకంఠంతో కోరుతున్నారు.

## ఆటోల బంద్ ను జయప్రదం చేయాలి

- ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి
- సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు



**కల్లూరు, ఆగస్టు 21: ప్రజా జ్యోతి** ఈనెల 24న జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రవ్యాప్త ఆటోల బంద్ ను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు పిలుపునిచ్చారు. కల్లూరు మధిర రోడ్డు ఆటో అడ్డా వద్ద ఆటో డ్రైవర్లు యజమానులు కార్మికులతో నిర్వహించిన సమావేశంలో బంద్ కు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. విఠల్ రావు మాట్లాడుతూ ఆటో రవాణా రంగ కార్మికుల కోసం ప్రత్యేక సంక్షే మ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఆర్టీసీ యాజమాన్యానికి ఎలక్ట్రికల్ ఆటోలు ఇవ్వాలనే ప్రతిపాదనను వెంటనే విరమించుకోవాలని అన్నారు. ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన రాష్ట్ర వ్యాప్త బంద్ ను జయప్రదం చేయాలని కోరారు. ఆటో యూనియన్ నాయకు లు కోమటి గోపాలరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ కా ర్మిక సంఘం డివిజన్ అధ్యక్షులు తన్నీరు కృష్ణార్జునరావు ఆటో యూనియన్ నాయకులు కత్తి నాగేశ్వరరావు, కోలా కృష్ణయ్య, ఎ. రాజేష్, ఎం. కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధి బాటలో కల్లూరు 15వ వార్డు

- సీసీ రోడ్లు డ్రైనేజీ పనులకు నిధులు.. హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు



**కల్లూరు, ఆగస్టు 21 : ప్రజా జ్యోతి** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో అభివృద్ధి పనులు వేగం పుంజుకోవడంతో స్థానిక ప్రజలు ఆర్షం వ్యక్తం చేస్తున్నారు. సాయిబాబా ఆలయ రోడ్డు పరిధిలో గత కొంతకాలంగా నెలకొన్న రోడ్లు డ్రైనేజీ సమస్యలకు పరిష్కారం లభిస్తుండంతో వార్డు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సిసి రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించడంతో వార్డులో మౌలిక వసతులు మెరుగుపడుతున్నాయని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. కల్లూరు మున్సిపాలిటీ అభివృద్ధికి సుమారు రూ. 15 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులను సమగ్ర అభివృద్ధి చేసి కల్లూరు రూపురేఖలు మార్చే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద నేతృత్వంలో కల్లూరు మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారని కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా అభివృద్ధి పనులు చేపట్టడం పట్ల ఎమ్మెల్యేకు మున్సిపల్ ప్రజా ప్రతినిధులకు స్థానికుల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ వైస్ చైర్మన్ కోటేశ్వరి కృష్ణారెడ్డి 15 వార్డు కౌన్సిలర్ యాస నాగమణి శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకుల బొల్లం ఉపేందర్ పాల్గొన్నారు.

## ఎర్రుపాలెం అంతర్రాష్ట్ర సరిహద్దు వద్ద వాహన తనిఖీలు

- : ఏసీపీ సారంగపాణి



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లు మరియు ఇతర వాహనాల్లో ప్రయాణించే వారు సీటు బెల్ట్ ధరించాలని, వాహనాలకు సంబంధించిన చెల్లుబాటు అయ్యే ధ్రువపత్రాలను వెంట ఉంచుకోవాలని వైరా ఏసీపీ సారంగపాణి సూచించారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు, వైరా ఏసీపీ మధిర రూరల్ సీఐ, మధిర టౌన్ సీఐ, వైరా సీఐ, సబ్ డివిజనల్ ఎస్ఐలు మరియు పోలీసు సిబ్బంది ఎర్రుపాలెం రింగ్ సెంటర్‌లోని అంతర్రాష్ట్ర సరిహద్దు వద్ద వాహన తనిఖీలు నిర్వహించి, వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఏసీపీ సారంగపాణి మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటి స్తూ అప్రమత్తంగా, బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని తెలిపారు. రో డ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ట్రాఫిక్ ని బంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని వాహనదారులకు విజ్ఞప్తి చేశారు.

# ఆగస్టు 24 న ఆటో బంద్ జయప్రదం చేయండి

- చలమాల విఠల్ రావు (సీఐటీయూ రాష్ట్ర కమిటి సభ్యులు)
- కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ వెంటనే అమలు చేయాలి
- పోస్టర్లు ఆవిష్కరించిన ఆటో కార్మికులు



**వేంసూరు, ఆగస్టు21 ప్రజాజ్యోతి** సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలం మర్లపాడు గ్రామంలో శ్రీ ఆంజనేయ ఆటో యూనియన్ అడ్డా వద్ద ఆగస్టు 24 సోమవారం జరగనున్న ఆటో బంద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం ఆటో కార్మికులు పోస్టర్లను ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సిఐటియు రాష్ట్ర కమిటి సభ్యులు చలమాల విఠల్ రావు మాట్లాడుతూ ఆర్టీసీ అనుసంధానంతో ఈవీ ఆటో విధానాన్ని తీసుకొస్తే ఆటో కార్మికుల జీవితాలు బుగ్గిపాలు అవుతాయన్నారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లూరు చంద్రశేఖర్. మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన 12 వేల రూపాయల హామీ గాలికొదిలేసిందని, ఎన్నికలకు ముందు ఇచ్చిన వెల్ఫేర్ బోర్డు హామీ ఊసే లేదని విమర్శించారు. సోమవారం జరగనున్న ఆటో బంద్ లో రాజకీయాలకతీతంగా ఆటో, ట్రాక్టర్, కారు, జేసిబి ఆపరేటర్లు పాల్గొనాలని విఠల్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో: సీఐటీయూ ఆటో యూనియన్ అడ్డా అధ్యక్షులు సాధు సుధాకర్, కోశాధికారి రియాజ్, పూరేటి మల్లయ్య, బొందల యాకోబు, కంచర్ల వెంకటేశ్వరరావు, కొండయ్య, సురేష్, షేక్ యాకుబ్, కావూరి భగత్ సింగ్, ముల్లంగి శ్రీను, సుందరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వరలక్ష్మి వ్రత మహోత్సవం

**కల్లూరు, ఆగస్టు 21: ప్రజా జ్యోతి** శ్రావణమాసం సందర్భంగా వరలక్ష్మీ వ్రతాన్ని మహిళలు శుక్రవారం మండల వ్యాప్తంగా అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వేకువ జామునే మహిళలు ఇళ్లను శుభ్రం చేసుకుని ప్రత్యేక అలంకరణలు చేసి వరలక్ష్మీదేవికి పూజలు నిర్వహించారు. కల్లూరు లోని స్త్రీ సంతాన వేణుగోపాల స్వామి దేవాలయం ఎన్ఎస్పి లోని శ్రీ మారెమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయాలకు చేరుకొని అమ్మవారిని దర్శించుకుని పసుపు కుంకుమ పూలతో ప్రత్యేక పూజలు చేశారు. వరలక్ష్మీ వ్రతం సందర్భంగా కుటుంబ సభ్యుల ఆయురారోగ్యాలు సుఖసంతోషాలు ఐశ్వర్యం కలగాలని మహిళలు అమ్మవారిని ప్రార్థించారు దీంతో మండలంలోని ఆలయాలు ఇళ్లు ఆధ్యాత్మిక వాతావరణంలో కలకలాడాయి.

